GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 348 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 27.06.2025 | పేజీలు : 3

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

# ఉద్యమాల గడ్డ గంజాయి అడ్డ కానివ్వం

- అందుకే 'ఈగల్' తీసుకొచ్చాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**ఒకనాటి ఉద్యమాల గడ్డ తెలంగాణ మాదక ద్రవ్యాల మహమ్మారికి అడ్డాగా మారకూడదన్న లక్ష్యంతో ఇకనుంచి రాష్ట్రంలో ఒక మొక్క గంజాయి మెలిచినా ఇట్టే కనిపెట్టే ఈ గల్ సెల్ ను ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. ప్రపంచంతో పోటీ పడే ఒక ఆరోగ్యకరమైన, మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించుకోవడంలో ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.**


**టి మీడియా,జూన్ 25,హైదరాబాద్ బ్యూరో:**

"అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం" పురస్కరించుకుని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో, తెలంగాణ వికలాంగులు, సీనియర్ సిటిజన్లు మరియు లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ సంయుక్తంగా శిల్పకళా వేదిక ప్రాంగణంలో డ్రగ్స్ నియంత్రణపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో ఒకనాడు ఉద్యమాలకు వేదికలైన కాలేజీలు, యూనివర్సిటీలు గంజాయి, మాదక ద్రవ్యాలకు వేదిక అయితే అది అందరికీ అవమానం. యువకులు డ్రగ్స్ బారిన పడి బలవుతున్నారు. డ్రగ్స్ నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. పాఠశాల, కాలేజీల్లో ఎక్కడైనా సరే దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే తెలియజేయండి. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో విద్యార్థులను స్కూళ్లు, కాలేజీల్లో చేర్పిస్తుంటే, కేవలం చదువు చెబితే చాలన్నట్టు యాజమాన్యాలు, అధ్యాపకులు భావించడం సరికాదు. వాటిని నియంత్రించడంలో యాజమాన్యాలకు కూడా బాధ్యత ఉంటుంది. కాలేజీల్లో డ్రగ్స్ ఆనవాళ్లు దొరికితే ఇక నుంచి వాటి యాజమాన్యాలపైన కూడా కేసులు నమోదు చేయండి. యాజమాన్యాలు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థుల నడవడికను కూడా గమనించాల్సి ఉంటుంది. డ్రగ్స్ నియంత్రణపై పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలతో నార్కోటిక్స్ బ్యూరో ఒక సమావేశం నిర్వహించాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో 68 శాతం యువత ఉంది. ఐటీతో సహా అన్ని రంగాల్లో దేశం ముందుకు వెళుతుంటే దెబ్బతీయడానికి, దేశాన్ని నిర్వీర్యం చేయడానికి ఇలాంటి డ్రగ్స్ మహమ్మారితో యువతను బలిగొనే కుట్రలు జరుగుతున్నాయి. దేశ రక్షణలో ముందు వరుసలో నిలుచున్న పంజాబ్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ భారిన పడియువత నిర్వీర్యమై పోతోంది. డ్రగ్స్‌తో ఎవరైనా తెలంగాణలో కాలు పెట్టాలంటే వందసార్లు ఆలోచించాలి. ఒక గడ్డి పరకైనా రాష్ట్రంలో అడుగుపెట్టినా వెన్ను విరుస్తాం. ఐటీ హబ్‌గా, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనమంతా విఫలమైనట్టే. యువతను సరైన దిశగా నడిపించాల్సిన అవసరం ఉంది. యువతను సరైన దిశలో నడిపించాలన్న ఉద్దేశంతోనే క్రీడా పాలసీని తెచ్చాం. నైపుణ్యాలను మెరుగుపరచడానికి స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. రేపటి రోజున ఎవరైనా క్రీడల్లో శిక్షణ తీసుకోవాలంటే తెలంగాణ వెళ్లాలన్న పరిస్థితి రావాలి. తెలంగాణను ఒక స్పోర్ట్స్ హబ్‌గా మార్చడానికి దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లోని యూనివర్సిటీలతో ఒప్పందాలు చేసుకున్నాం. ప్రపంచంతో పోటీ పడే శక్తి, యుక్తి దేశంలో ఉంది. తెలంగాణలోని 1కోటి 50 లక్షల ఎకరాల్లో ఒక్క గంజాయి మొక్క మొలవొద్దు. ఒక్క గంజాయి మొక్క మొలిచినా ఈ ఈ గల్(గద్ద) ఇట్టే పట్టేస్తుంది. ఈ గద్ద ఈరోజు నుంచే పనిచేస్తుందిఅని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎంపీలు అనిల్ కుమార్ యాద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి , సినీనటులు రామ్ చరణ్ విజయ్ దేవరకొండ గారు, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ గారు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు , హెూం సెక్రెటరీ రవి గుప్తా తెలంగాణ డీజీపీ జితేందర్ , తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యా తో పాటు అధికారులు, యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారితో సహా కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ మాదక ద్రవ్యాల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేశారు.

# బనకచర్ల పై ముదురుతున్న రాజకీయం

## మళ్లీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్!



**టి మీడియా, జూన్ 26, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణలో బనకచర్లపై పొలిటికల్ ఫైట్ ఇప్పుడప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ రగడ పీక్స్‌కు చేరుకుంది. రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగుతోందని బీఆర్ఎస్ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాము ఈ అంశాన్ని లేవనెత్తే వరకు అసలు ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదని కారు పార్టీ కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తోంది.ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలంగాణ ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మరింతగా తప్పుబడుతోంది. చర్చల అంశాన్ని చూపించి కాంగ్రెస్‌ని ఇరుకునపెట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ఏపీతో చర్చలు జరపడం సరికాదని.. ముందు అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేస్తోంది.

### కాంగ్రెస్ వ్యూహాలు

అయితే ఈ అంశంలో బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేందుకు కాంగ్రెస్ కూడా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు మీద అసెంబ్లీలో చర్చకు సిద్ధమా కేసీఆర్..? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గోదావరిలోకి 3 వేల టీఎంసీలు వెళ్తున్నాయని చెప్పింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు.

### బీఆర్ఎస్ టార్గెట్‌గాఉత్తమ్ ప్రజెంటేషన్

మరోవైపు గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల 30న బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామన్న ఉత్తమ్.. గతంలో బీఆర్ఎస్ ఈ ప్రాజెక్ట్‌కు ఎలా సహకరించిందో వివరిస్తామన్నారు. గతంలో ప్రగతిభవన్ వేదికగా ప్రాజెక్టు డిజైన్ అయిందన్నారు.

### బీఆర్ఎస్, కాంగ్రెస్ రాజకీయ ఎత్తులు

ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్ రెండూ బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో రాజకీయంగా ఎత్తుకుపైఎత్తు వేస్తుండటంతో.. రాబోయే రోజుల్లో ఇది అంశంపై మరింత రగడ ఖాయమనే చర్చ జరుగుతోంది.

# నదిలో పడిపోయిన బస్సు

- ఒకరు మృతి
- పలువురు గల్లంతు

**టి మీడియా,జూన్ 26,ఉత్తరాఖండ్ :**

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు అదుపుతప్పి అలకనంద నది )లో పడిపోయింది. అలకనంద నదిలో పడిపోయిన బస్సు.. ఒకరు మృతి.. పలువురు గల్లంతు ఉత్తరాఖండ్)లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు అదుపుతప్పి అలకనంద నది ) లో పడిపోయింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గల్లంతయ్యారు. రుద్రప్రయాగ్ జిల్లాలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది.బద్రీనాథ్ నుంచి పర్యాటకులతో వెళ్తున్న బస్సు ఘోల్తీర్ ప్రాంతం వద్ద అదుపుతప్పి అలకనంద నదిలో పడిపోయింది. సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకూ ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 10 మంది గల్లంతయ్యారు. ఏడుగురిని అధికారులు సురక్షితంగా కాపాడారు. వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. గల్లంతైన వారి కోసం నదిలో గాలింపు చేపడుతున్నారు. ప్రమాద సమయంలో బస్సులో 18 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. అయితే, ప్రస్తుతం ఉత్తరాదిన భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీంతో అలకనంద నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఈ కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు అధికారులు తెలిపారు.



# మిగులు ధాన్యం ఏం చేయాలి?

## పౌరసరఫరాల సంస్థ తర్జనభర్జన

**టి మీడియా, జూన్ 26, హైదరాబాద్ బ్యూరో:**

రబీ సీజన్?లో(యాసంగి) ధాన్యం సేకరణ గత సీజన్లతో పోలిస్తే ఈ సారి భారీగా ఉన్నట్లుగా తెలుసుస్తోంది. వడ్ల సేకరణ గత సీజన్లతో పోలిస్తే ఈసారి భారీగా ఉంది. ఫుడ్? కార్పొరేషన్ ఆఫ్? ఇండియా (ఎఫ్‌సీఐ) ఈ సీజన్‌లో తెలంగాణ నుంచి 52 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు అనుమతించగా తెలంగాణ ప్రభుత్వం సేకరించిన ధాన్యం 74 లక్షల టన్నులు దాటింది. దీంతో మిగులు ధాన్యాన్ని ఏం చేయాలంటూ పౌరసరఫరాల సంస్థ తర్జనభర్జన పడుతోంది. సేకరించిన వడ్లలో దొడ్డు రకాలే 52 లక్షల టన్నులుగా ఉంది. సన్నాలు 22 లక్షల టన్నుల పైచిలుకు ఉన్నాయి.రైతులు ఇబ్బంది పడొద్దని : సాధారణంగా ఇతర రాష్ట్రాలు భారత ఆహార సంస్థ(ఎఫ్?సీఐ) అనుమతించిన మేరకే ధాన్యం కొనుగోళ్లు చేస్తాయి. లక్ష్యం పూర్తయ్యాక ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసివేస్తాయి. ఎఫ్‌సీఐ అనుమతించిన 52 లక్షల టన్నుల లక్ష్యం మే నెల మూడో వారం ప్రారంభంలోనే పూర్తయినప్పటికీ తర్వాత కూడా కొనుగోళ్లు యథాతథంగా కొనసాగాయి. జూన్ ఆఖరి వారం వచ్చినా ఇంకా కొన్ని కొనుగోలు కేంద్రాలు తెరిచే ఉన్నాయి. 'రైతులు ఇబ్బంది పడొద్దని, చివరిగింజ వరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వ నిర్దేశించింది' అని పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డీఎస్ చౌహాన్ 'ఈటీవీభారత్?కు'కు వెల్లడించారు.గోదాముల్లో నిల్వ చేసేందుకు తగినంత చోటు లేని పరిస్థితిలో మిగులు వడ్లపై పౌరసరఫరాల సంస్థ పలు ప్రతిపాదనల్ని పరిశీలిస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్రం నుంచి ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 74 లక్షల టన్నులకు పెంచి తీసుకోవాలని డీఎస్ చౌహాన్ కొద్దిరోజుల క్రితం కేంద్రాన్ని కోరారు. ఇందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించకపోతే సన్న ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి విక్రయించాలన్న ఆలోచన కూడా ఉంది.



### గణనీయంగా పెరిగిన దిగుబడి

తెలంగాణ రాష్ట్రంలో ఈ యాసంగి సీజన్‌లో రికార్డుసాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. గత ఖరీఫ్ సీజన్ నుంచి సన్న ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ప్రకటించింది. దీంతో ఈ యాసంగి సీజన్?లో వరి సాగు విస్తీర్ణం, దిగుబడి భారీగా పెరిగాయి.

# రేవంత్ సర్కార్ మరో శుభవార్త..

- భారీగా ఉద్యోగాల భర్తీ

3లో..

# పుట్టగొడుగుల్లా బిర్యానీ సెంటర్లు

- ఇష్టం వచ్చిన విధంగా ధరలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ఫుడ్ ఇన్స్పెక్టర్
- బహుమతులు ఆఫర్లతో ఆరోగ్యంతో చెలగాటం

**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :**

జిల్లాలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న హొటల్లు, ఫ్రై రైస్ బండ్లు, క్యాంటీన్లు, రెస్టారెంట్లు, చిన్నచిన్న హొటల్లున్నాయి.రుచికరమైన ఆహారం తిందామని హొటల్ కి వెళ్లే ఆసుపత్రి పాలు అవ్వాల్సిందే. బహుమతులు ఆఫర్ ల పేరుతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.రాత్రి తయారు చేసిన ఆహార పదార్థాలను మరుసటి రోజుకు నిలువ ఉంచిన మాంసం చికెన్, మటన్ నాసిరకం కల్తీ రసాయనాలతో ఆహార పదార్థాలను కలర్ ఫుల్ గా తయారు చేయడంతోహొటల్ నిర్వాహకులు నాణ్యతకు పాతరేస్తున్నారు. ఘుమ ఘుమలాడే తిను బండారాలు, బిర్యానీ, కొత్త కొత్త వెరైటీలు వినియోగదారుల ఆరోగ్యాన్ని హరిస్తూ కలిగిస్తున్నాయి. వంట గదిలో పాటించాల్సిన పట్టించుకునే నాధుడు లేకపోయాడు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, సానిటరీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో వనపర్తి జిల్లా అంతా




కల్తీగా మారిన మారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు కుళ్లిన మాంసం బిర్యాని విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రాత్రి పది, పదకొండు గంటలవరకు మటన్, చికెన్ ఆహార పదార్థాలు, బిర్యాని మిగిలిన వాటిని ఫ్రిజ్లో భద్రపర్చి తెల్లవారు దానినే మాంసం, చికెన్ బిర్యాని విక్రయాలకు ఉంచుతున్నారు అన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ సానిటైజ్ అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. . దీంతో హొటల్లలో ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది.రకరకాల పేరిట బిర్యాని, చికెన్, మటన్ హొటళ్లు కాకుండా మర్రికుంట కలెక్టర్ కార్యాలయం మొదలుకొని గోపాల్పేట రోడ్ వరకు బస్సు డిపో నుంచి కొత్తకోట రోడ్డు వరకు ఫుడ్ కోర్టులు జోరుగా వెలుస్తున్నాయి. కల్తీ నూనె, కల్తీ మాంసం, కల్తీ ఆహార పదార్థాలతో రకరకాల పేరిట మటన్, చికెన్ బిర్యాని నాన్వెజ్ హొటళ్లలో ఉంచుతున్నారు. హొటళ్లతో పాటు పలు బార్ లలో ఈ తతంగం కొనసాగుతున్నప్పటికీ ఏనాడు అధికారులు ఈ నాన్ వెజ్ హొటల్లో తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. ఎమర్జెన్సీ సేవలు మాదిరిగానే హొటల్లలో ఫోన్ ద్వారా ఆన్లైన్ ద్వారా బిర్యాని, మటన్, చికెన్ పార్సిల్లు ఇంటికే చేరవేస్తున్నారు. ఒక్కొక్క హొటల్లలో అర్ధరాత్రి 12గంటలు దాటినా కూడా హొటల్లలో బిర్యాని అమ్ముతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 11 గంటల వరకు నాన్వెజ్ హొటళ్లు తెరిచి ఉండాలని నిబంధనలున్నప్పటికి నిబంధనలు తుంగలో తొక్కి హొటళ్లను 12 గంటల వరకు తెరిచి ఉంచుతున్నారు. ఓ అధికారి కార్యాలయంకి కూత వేటు దూరంలోనే ఓ హొటల్లో మద్యం




విక్రయాలు అందుబాటులో ఉంచుతున్నారు. మద్యం సైతం ఆ హొటల్ల అందుబాటులో ఉంచుతున్నట్లు ఆరోపణలున్నాయి. వీటికి అనుమతులు ఉన్నాయా? లేక కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల



## బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఉమా మహేష్

**టీ మీడియా,26 జూన్,జగిత్యాల :**

బీసీ,న్యాయవాదుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ను,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశాలతో,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ సూచన మేరకు గురువారం నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ తెలిపారు. విద్యార్థి నేతగా,బీసీ సంక్షేమ సంఘంలో అంతేగాక 19 సంవత్సరాలుగా వివిధ సామాజిక ఉద్యమాల్లో పనిచేసిన న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ ను నియమించడం పట్ల జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ...న్యాయవాద సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తానని,సంఘ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యం

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**టీ మీడియా ,జూన్ 26 ,మెదక్ జిల్లా ప్రతినిధి :**

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు సే నో టు డ్రగ్స్ సేవ్ టు లైఫ్ మత్తు పదార్థాలను సేవించడం ఆరోగ్యానికి హానికరం, అని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూమాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలిప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ సూచించారు గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా నిలుస్తూన్న మాధకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు జిలాల్లో గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలోని కళాశాలలో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కళ బృందం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారుమత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే డయల్ 100,1908, పోలీస్ %ఎబ% సమాచారం అందించాలని సూచించారు.




## జూరాల ప్రాజెక్టుకు ముప్పు లేదు

- ఎస్.ఈ రహీముద్దీన్

**టీ మీడియా, జులై 26, ఆత్మకూరు:**

వనపర్తి జిల్లా అమరచింత మండలంలో గల జూరాల ప్రాజెక్టులో 4,8,12,19,21,25,27, 31వ గేట్లు తెగిన రోప్ వేవరద పెరుగుతుండటం తో భయాందోళనలో సమీప గ్రామాల రైతులు.ప్రమాదం ఏమీ లేదంటున్న ప్రాజెక్ట్ అధికారులు. జూరాల ప్రాజెక్టుకు గేట్ల రోప్ (తాడు) రబ్బర్లు ప్రతి సంవత్సరం మార్చుతుంటామని ఈ సంవత్సరం కూడా కొన్ని రోప్స్ మార్చామని, జూరాల ప్రాజెక్టుకు వరద అనుకోకుండా ఒక నెల ముందుగా వచ్చినందున మిగతా రూప్స్ మార్చడం మిగిలిపోయిందని, ప్రాజెక్టుకు ఎలాంటి ముప్పు ఉండదని, గత సంవత్సరంలో పది లక్షల క్యూసెక్కుల నీరు వదిలామని ఇప్పుడు లక్ష క్యూసెక్కుల నీరు మాత్రమే వదులుతున్నామని డ్యామ్ భద్రతకు ఇలాంటి ముప్పు లేదని ఎస్ ఈ రహీముద్దీన్ తెలిపారు.



## గంగారం బిడ్డ శివ ప్రసాద్‌కు సన్మానం

**టీ మీడియా , జూన్ 26, పెద్దపల్లి బ్యూరో :**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన మండల సూర్య దినపత్రిక సీనియర్ జర్నలిస్టు బాలే శివప్రసాద్ ను స్థానిక నాయకులు పలువురు గురువారం శాలువాతో సన్మానించారు. టి యు డబ్ల్యూ జె జిల్లా కమిటీ ఎన్నికల్లో ఇటీవల శివప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శివప్రసాద్ స్వగ్రామం గంగారం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసే జర్నలిస్టు వృత్తి సమాజంలో ఉన్నత మైనదని, దానికి వెలకట్టలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువత నాయకులు మేడి అశోక్ గౌడ్, మత్స్య సహకార సంఘం మాజీ జిల్లా డైరెక్టర్ రేకుల రఘు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, గంగారం మాజీ ఉపసర్పంచ్ గుడ్ల సంపత్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం, స్థానిక రేషన్ డీలర్ ముదురుకోళ్ల సదయ్య, గరిగంటి మల్లయ్య, ముంజాల రాజమల్లు, నూనె అశోక్ తదితరులు పాల్గొన్నారు.రాబోయే రోజుల్లో మన గ్రామ పంచాయతీ ఎన్నికలలో మీ లాంటి వారు పోటీలో ఉండి గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం తోడ్పడాలని గ్రామ ప్రజలు అన్నారు మీ లాంటి సీనియర్ వ్యక్తులు మీకున్న అనుభవాలు మీకు ఉన్న పరిచయాలతో రాజకీయాల్లోకి వచ్చి గ్రామం అభివృద్ధి జరుగుతుందని భావిస్తున్నామని గ్రామ ప్రజలు కోరారు.



## బిజెపి మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి రంజిత్ కుమార్

**టీ మీడియా,జూన్ 26,గోదావరిఖని :**

గోదావరిఖని ఎల్బీనగర్ 32వ డివిజన్ కు చెందిన బొడ్డుపల్లి రంజిత్ కుమార్ ను మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పెద్దపెల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని మండల నూతన కమిటీలను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ...తన నియామకానికి సహకరించిన బిజెపి రామగుండం ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్,అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్,మండల అధ్యక్షులు ఐత పవన్ 32 వ డివిజన్ కార్యకర్తలకు,ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## ఆర్డీవోను కలిసిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం రోజు వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలలో ఉన్న దళితుల భూముల గురించి చర్చించిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు. దానికిగాను ఆర్డీవో సుబ్రహ్మణ్యం సానుకూలంగా స్పందించారు.నూతన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు. చింతకుంట విశ్వం బాబు, ద్యారపోగు వెంకటేష్, మాదారి భోజ రాజు, జి వెంకటేష్ అందరూ కలిసి ఆర్డీవో సుబ్రహ్మణ్యంకి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.



## యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, జూన్ 26. వనపర్తి బ్యూరో :**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వాడకం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన భారీ ర్యాలీకి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత సిగరెట్ కానీ మత్తు పదార్థాలు కానీ ఒక్కసారి తాగి చూద్దాం ఎలా ఉంటుందో అని ప్రయత్నం చేస్తారని అదే ఒక అలవాటుగా మారి మత్తుకు బానిసగా మారి తన జీవితంతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నాశనం చేసినవారవుతారని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల వాడకం నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు లేదా రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తె వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలను సేవించడం వల్ల మన శరీరం అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు అవుతామని, ఆసపత్రితో పాటు జైలు పాలవు తామన్నారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, డిఎస్పి వెంకటేశ్వరరావు,జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి,యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి ,డి. ఈ .ఓ అబ్దుల్ ఘని, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, మెడికల్ కళాశాల విద్యార్థులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రజలు ఆహ్లాదం పొందేందుకు మరిన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ నల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించారు. పట్టణ ప్రజలు ఉదయం సాయంత్రం నడకతో పాటు కుటుంబంతో ఆహ్లాదంగా గడిపేందుకు మినీ ట్యాంక్ బండ్ వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఇప్పటికే మంజూరు చేసిన పనులను చాలా ఆలస్యంగా పూర్తి చేస్తున్నారని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ డి. ఈ కి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి కలెక్టర్ వెంట ఉన్నారు.






## అవినీతితో పక్కదారి పట్టిన అభివృద్ధి పనులు

**అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు**

**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణంలో సమన్వయం లేని నాయకుల ఇష్టారాజ్యం కాంట్రాక్టర్ల అవినీతి అధికారుల లాలూచితో పక్కదారి పట్టిన అభివృద్ధి పనులు. మున్సిపాలిటీ పరిధిలో వేసే 50 కోట్లకు పైగా టీయుఎఫ్ యుడిసి నిధులతో చేపట్టిన సీసీ రోడ్లలో అవినీతి, అక్రమాలు. పలు సాక్షాదారాలతో బయటపెట్టిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పట్టణంలో వేస్తున్న సిసి రోడ్లలో నాణ్యత లేదని, అలాగే ఇక్కడ పడితే అక్కడ వేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వారికి కావలసిన చోట వేసుకుంటూ వెళ్తున్నారని, కొన్ని చోట్ల కొందరు చిన్న నాయకులు జేబులు నింపుకొని వేస్తున్నారనేది నిజమని, రోడ్డు అవసరం ఉన్న చోట కాకుండా అవసరం లేని చోట వేస్తున్నారని అధికారుల పర్యవేక్షణ లేదని, మంచి రోడ్లను తీసివేసి మళ్లీ రోడ్డు వేశారని, కోతికి కొబ్బరి చిప్ప ఇచ్చిన చందంగా వీరి వ్యవహారం ఉందని తెలిపారు. ఈ వ్యవహారం అంతా సిడిఎంఎ కు, తెలంగాణ సీ.ఎస్ కు, హ్యూమన్ రైట్స్ కు, అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, కొత్తగొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, కురుమూర్తి, రాము, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని యువత నిర్మించాలి

**టీ మీడియా ,జూన్ 26 ,దేవరకద్ర :**

మత్తుతో జీవితాలు చిత్తు – యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నుండి బాయ్స్ హై స్కూల్ వరకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం సే, నో, టు డ్రగ్స్..అనే అంశంపై విద్యార్థులుతో నిర్వహించిన అవగాహన ర్యాలీ లో పోలీస్ అధికారులు, వివిధ విభాగాల అధికారులతో కలసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే. ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా.. జీవితంలో ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, చదువుపై దృష్టి పెట్టి, లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని , జీవితంలో పైకి రావాలని కోరారు. ఒక్క రోజు ర్యాలీ నిర్వహించి, మరిచి పోకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని కోరారు, డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.చదువుకునే వయసులో యువత, చెడు వ్యసనాలకు గురి కాకుండా క్రమశిక్షణతో, మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ" కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీస్ విభాగం కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. "డ్రగ్స్ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని తెలిపారు.మాదకద్రవ్యాల వినయోగం సమాజాన్ని మానసికంగా, ఆర్థికంగా నాశనం చేస్తుందని, మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం అందరూ కృషి చేద్దామని అన్నారు.



## ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 26 ,వరంగల్ బ్యూరో:**

గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన సేంద్రియ ప్రకృతి వ్యవసాయం పై రైతు అవగాహన సదస్సులో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు మారాలని అన్నారు.తరతరాలుగా వస్తున్న సంస్కృతి వ్యవసాయం అని, దేశ వ్యవసాయ రంగం ప్రపంచానికే అగ్రస్థానం అని అన్నారు. ప్రపంచ మార్కెట్లో పోటీపడి రైతులు పంటలు పండించినప్పుడే దేశం ఉన్నత స్థాయికి ఎదుగుతుందని, రైతులు గౌరవంగా జీవించగలుగుతారన్నారు. పిఎసిఎస్ లో వ్యాపార దృక్పథం పోయి రైతు శ్రేయస్సుకు పనిచేసినప్పుడే రైతులు అభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారన్నారు. సేంద్రీయ పంట వ్యవసాయ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, మండలానికి 125 మంది రైతులు ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం దేశం అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాష్ట ఆదాయం 34% రైతుల నుండే వస్తుందని, రైతుల ఆదాయం పెరిగితేనే రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగా అభివృద్ధికి కృషిచేస్తుందన్నారులి. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు

- అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 26, వరంగల్ బ్యూరో:**

గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, అలాగే పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ప్రజాప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తామని రవాణా ఖర్చులు చెల్లించాలన్నారు. 450రూ టన్ను కంకర అందజేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్,ఏక కాలంలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారులి. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిత రామకృష్ణ, మండల అధ్యక్షుడు కట్కూరు దేవేందర్ రెడ్డి, కుంకుమేశ్వరాలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, మాజీ కౌన్సిలర్స్, సమయం కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ హామీలు

- బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన పలువురు కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :**

ఘనపూర్ మండలం రుక్కన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ ఏం. రవినాయక్, నాయకులు కె.బాలు నాయక్,కె.రాములు నాయక్,పి.సంతు నాయక్, ఎం. రేఖ్యానాయక్ తదితరులు గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో వారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు, మహిళలకు,వృద్ధులకు, నిరుద్యోగులకు, మహిళలకు ఇచ్చిన హామీలు నమ్మి కె.సి.ఆర్ గారు ఇచ్చిన సంక్షేమ పథకాలను రెట్టింపు చేసి ఇస్తామని చెబితే నమ్మి మోసపోయామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అహర్నిశలు కృషి చేస్తే సంక్షేమ పథకాలు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు భీమా,బోనస్,మహిళకు 2500,వృద్ధులకు 4000ఆసరా పింఛన్లు,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,ఉద్యగాలు కల్పించడంలో ఘోరంగా విఫలం అయ్యిందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అహంకారం పెరిగి పని చేసిన నాయకులను నిర్లక్ష్యం చేస్తుందని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిన నేటికి ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల నిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటుపడ్డదని అందుకే కార్మికులకు, కర్షకులకు,రైతులకు,మహిళలకు, విద్యార్థుల, హరిజన, గిరిజన,బడుగు,బలహీన,మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన బి.ఆర్.యస్ పార్టీలో చేరుతున్నామని గౌరవ నిరంజన్ రెడ్డి నాయకత్వములో మా మండలాన్ని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్,పార్టీ అధ్యక్షులు రాళ్ళ. కృష్ణయ్య, మాజీ సర్పంచులు నార్య నాయక్, పిన్యా నాయక్, శ్రీను నాయక్, మన్యం గౌడ్, పెంకుల. ఆంజనేయులు, గోత్ర కృష్ణ, చిట్యాల.రాము పాల్గొన్నారు.

# వరల్డ్ బెస్ట్ స్కూల్స్

- టాప్ 10లో ప్రభుత్వ పాఠశాల
- మరో 3 భారతీయ విద్యాసంస్థలకు చోటు




**టి మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :**

ప్రపంచంలోనే అత్యుత్తమ పాఠశాలల టాప్-10లో భారత్?కు చెందిన ఓ ప్రభుత్వ స్కూల్ చోటు దక్కించుకుంది. ఏటా యూకేకు చెందిన %ు%4 ఎడ్యుకేషన్ అనే సంస్థ ప్రపంచంలోనే ఉత్తమ పాఠశాలల జాబితాను ప్రకటిస్తుంది. ప్రపంచంలో ఉత్తమ పాఠశాల బహుమతుల కోసం వివిధ కేటగిరీల్లో భారత్ నుంచి నాలుగు పాఠశాలలు టాప్ -10కు ఎంపికయ్యాయి. అందులో హరియాణాలోని ఫరీదాబాద్‌లోని ప్రభుత్వ బాలికల సీనియర్ సెకండరీ పాఠశాల (ఎన్ఐటీ-5) ఒకటి కావడం గమనార్హం. మిగతా మూడు మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తర్?ప్రదేశ్?కు చెందిన పాఠశాలలు ఉన్నాయి.సపోర్టింగ్ హెల్తీ లైవ్స్' విభాగంలో ఫరీదాబాద్ ప్రభుత్వ పాఠశాల టాప్- 10 ఫైనలిస్టుల్లో స్థానం దక్కించుకుంది. ఈ పాఠశాల ఎంతో మంది బాలికల జీవితాలను మార్చడంలో కీలక పాత్ర పోషించింది. శారీరక, మానసిక ఆరోగ్యం, పోషకాహారం, కమ్యూనిటీ భాగస్వామ్యం వంటి అంశాలపై దృష్టి పెట్టి వాటిని విద్యతో అనుసంధానం చేస్తూ వారి జీవితాల్లో కీలక మార్పును తీసుకొస్తోంది.

**టీ4 ఎడ్యుకేషన్ అంటే ఏమిటి?**

టీ4 ఎడ్యుకేషన్ అనే అంతర్జాతీయ విద్యా సంస్థను 2020లో లండన్ కరోనా సమయంలో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు, స్కూల్ ప్రిన్సిపల్‌లు, విద్యా వ్యవస్థలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుంది. అలాగే కమ్యూనిటీ సహకారం, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణ, ప్రతికూలతలపై విజయం, ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడం అనే ఐదు విభాగాల్లో పాఠశాలలను గుర్తించి ఆ పాఠశాలలను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా ఈ ప్రైజ్ లను అందజేస్తుంది. ఈ ప్రైజ్?లపై టీ4 ఎడ్యుకేషన్ వ్యవస్థాపకుడు వికాస్ మాట్లాడుతూ 'ఏఐ వంటి సాంకేతికతలతో ప్రపంచం చిన్నగా మారిపోయింది. వాతావరణ మార్పులు, సంక్షోభాలు, పేదరికం వంటి సవాళ్లు పెరుగుతున్న ఈ కాలంలో మంచి విద్యలేని ప్రపంచం ప్రమాదకరమైంది. విద్యకు ప్రాధాన్యత మరింత పెరిగింది' అన్నారు.

**అక్టోబర్‌లో అవార్డులు**

ప్రపంచంలోని ఐదు విభాగాల్లోని 50 ఫైనలిస్ట్ పాఠశాలలు ఓపెన్ ఓటింగ్‌లో పాల్గొంటాయి. అందులోని ప్రజాదరణ ఆధారంగా అవార్డును నిర్ణయించనున్నారు. బెస్ట్ స్కూల్ ప్రైజ్?లు పొందిన పాఠశాలల తుది జాబితాను తయారు చేసి అక్టోబర్?లో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా 100కి పైగా దేశాల్లో పనిచేస్తోంది. ఆయా దేశాల్లోని 2 లక్షల మందికిపైగా ఉపాధ్యాయులను సమన్వయం చేస్తోంది. విజేతలు, ఫైనలిస్టులు నవంబర్ 15-16 తేదీల్లో అబుదాబీలో జరిగే వరల్డ్ స్కూల్స్ సమ్మిట్‌కి ఆహ్వానించి అక్కడ అవార్డులను ప్రధానం చేయనున్నారు.ప్రపంచంలోనే టాప్10లో ఫరీదాబాద్‌లోని ప్రభుత్వ బాలికల సీనియర్ సెకండరీ పాఠశాల చోటు దక్కించుకోవడంపై ప్రిన్సిపల్ కృష్ణ చంద్ హర్షం వ్యక్తం చేశారు. 'మా పాఠశాలలో మొదటి తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలికలు చదువుతున్నారు. మొత్తం 45 తరగతి గదులు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఉండాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఇందులో ఉన్నాయి. మా పాఠశాల ఫలితాల శాతం 98%గా ఉంది. విద్యార్థినులు క్రీడలు, సంగీత కార్యక్రమాలు ఇలా అన్ని విషయాల్లో పాల్గొంటారు'అని తెలిపారు.రోబోటిక్ బోధన, ఆత్మరక్షణ శిక్షణఈ పాఠశాలలో అనేక సదుపాయాలు ఉన్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణ చంద్ చెప్పారు. 'ఇక్కడ విద్యార్థులే వృక్షాలను సంరక్షిస్తున్నారు. వాటి ఫలాలను వారే తింటున్నారు. పాఠశాలను హైటెక్ పద్ధతిలో నిర్మించారు. ఇందులో రోబోటిక్స్ ఆధారిత బోధన, కంప్యూటర్ ల్యాబ్, యోగ క్లాసులు, పెద్ద మైదానం ఉంది. విద్యార్థులు ఉదయం పాఠశాలకు వచ్చిన వెంటనే వ్యాయామాలు చేస్తారు. ప్రత్యేక పీటీ టీచర్లు విద్యార్థినులకు శారీరక వ్యాయామం నేర్పిస్తారు. విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణ ఉంటుంది. కొంతమంది విద్యార్థులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ కూడా ఇవ్వబడుతోంది. శుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తాం. విద్యార్థులకు తరచూ వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేస్తాం' అని వెల్లడించారు.



# వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

- ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించుకోవాలి

**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ -1, గ్రూప్ -2 , గ్రూప్ - 3 ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాదిగ డిమాండ్ చేశారు.గోపాల్ పేట మండలం కేంద్రంలో మాదిగ కులస్తుల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డాకుల పవన్ కళ్యాణ్ మాదిగ అధ్యక్షతన జరిగింది. గట్టు స్వామి మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి )వనపర్తి జిల్లా కో కన్వీనర్ సమన్వయం చేసి ఈ కార్యక్రమంలో ముందుగా మాదిగల చైతన్య సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు టైగర్ జంగయ్య మాదిగ, గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గార్లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎమ్మార్పీఎస్ విజయం సాధించిందని అన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణలో అన్ని శాఖల్లో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కానీ ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగలకు దక్కుండ కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమ మొదలైన తరువాతనే మాదిగ జాతికి గుర్తింపు గౌరవం లభించిందని అన్నారు.అందువల్ల ఎస్సీ వర్గీకరణ విజయం తరువాత జరుగుతున్న .ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం జూలై 7 న ఘనంగా నిర్వహించాలని , జాతి జెండా పండుగగా భావించి . ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మీసాల నాగరాజు , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకలపల్లి పరశు రాముడు, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వర్మ, సోషల్ మీడియా నాయకులు శాన్, పులేందర్,బాలస్వామి శరత్, దశరథం, జి ఆంజనేయులు, చిన్నమన గుంటపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ ధర్మశాస్త్రి, మాజీ ఎంపిటిసి సభ్యులు మహేందర్, ఎల్లయ్య ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టును సందర్శించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

**టీ మీడియా జూన్ 26 ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా అమరచింత మండలం ,జూరాల ప్రాజెక్ట్ ను సందర్శించిన మాజీ మంత్రులు డా.సి.లక్ష్మా రెడ్డి , శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రాం మోహన్ రెడ్డి.తెగిపోయిన స్పిల్ వే గేట్ ఐరన్ రోప్ లను పరిశీలించిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లుఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గేట్ మరమ్మతులు చేసే పరిస్థితి లేదని పట్టించుకోని కారణంగా నీళ్ళు వృధా అవుతున్నాయని రైతుల మీద కక్ష్య ఉంది. నీళ్ల విషయం లో శ్రద్ధ లేదనిమన వాటా వాడుకోలేక 65 టీ ఏం సి దిగువకు వదిలేస్తున్నారు.మా హాయం లో చెరువులు నింపినం,చెక్ డ్యామ్ లు కట్టాం,రైతుల కంటే ఎమ్మెల్యే కు బిజీ షెడ్యూల్ ఏముంటుందని ప్రశ్నించారు. బీమా, కోయిల్ సాగర్ లిఫ్ట్ వరద రాగానే లిఫ్ట్ చేయలేదని, జిల్లా పెండింగ్ ప్రాజెక్ట్ ల మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఉద్దేశ్యపూర్వకం గానే ప్రాజెక్ట్ లు పక్కన పెట్టారు. సీఎం సొంత జిల్లా కు మేలు చేసే విధంగా పని చేయాలి. ఏప్రిల్ వరకు నీళ్ళు వృథా పోతాయని ప్రభుత్వం ముద్దు నిద్రపోతుందని విమర్శించారు.

## భాదితులను పరామర్శించిన దొమ్మాటి

**టీ మీడియా, జూన్ 26 ,వరంగల్ బ్యూరో:**



పరకాల పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గూడెల్లి సదన్ కుమార్ గారి తల్లి గూడెల్లి వీరమ్మ.పిఎ సిఎస్ మాజీ చైర్మన్ ఆకుల కుమార్ సోదరుడు ఆకుల రాజు, ఇటీవల మరణించగా, వారి చిత్రపటాలకు పూలమాలలువేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబాలను పరామర్శించి, మరణానికి గల కారణాలు తెలుసుకొని, వారికి ధైర్యం చేకూర్చిన లిటిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య తో పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్,మంద రాంచందర్, పరకాల మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. మడికొండ శ్రీను, నాయకులు ఒంటెరు రామూర్తి, ఆముదలపల్లి మల్లేష్ గౌడ్, గొట్టే రమేష్, బొచ్చు భాస్కర్ పాలకుర్తి శ్రీను, బొచ్చు రవి, , బొచ్చు కుమార్, ప్రశాంత్, బొజ్జం సాయి, పసుల తిరుపతి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన థియేటర్ సీలింగ్

**టీ మీడియా ,జూన్ 26 ,వరంగల్ బ్యూరో:**



మహబూబాబాద్‌లోని ముకుందా థియేటర్‌లో రాత్రి కుబేర సినిమా సెకండ్ షో చూస్తుండగా ఒక్కసారిగా ప్రేక్షకుల మీద ఊడి పడిన సీలింగ్ పైకప్పు.. పలువురికి స్వల్ప గాయాలు .దీంతో థియేటర్ యాజమాన్యంతో రాత్రి గొడవకు దిగిన ప్రేక్షకులునిర్లక్ష్యంగా వ్యవహరించిన థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.

## సిసి రోడ్ బస్తీలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, జూన్ 26,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారం , సుభాష్ చంద్రబోస్ నగర్ - ఎ లో కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గణేష్ టెంపుల్ నుండి చిల్లా వరకు, బస్వరాజ్ ఇంటి నుండి చాన్ ఇంటివరకు, శ్రీను ఇంటి నుండి చిల్లావరకు, ట్రాన్స్ఫర్మర్ నుండి చంద్రగిరి బార్డర్ వరకు 38 లక్షలతో సీసీ రోడ్లు సాంక్షన్ అయినందున ఆయా బస్తిలను పరిశీలించారు.అనంతరం బస్తివాసుల సమస్యనుసత్వరగా పరిష్కారించినందుకు కూన శ్రీశైలం గౌడ్ కి కృత్ణతలు తెలిపారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి సుభాష్ చంద్రబోస్ నగర్ -ఎ లో కాలనీవాసులు రోడ్ల సమస్యతో ఇబ్బందిపడిన ఎ నాయకుడు పట్టించుకునే పాపానపోలే ఈ సమస్య నా దృష్టికి రాగానే సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. ప్రభుత్వలు ఎన్ని మారిన కుత్బుల్లాపూర్ ప్రజల నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అని గుర్తుచేసిన కాలానివాసుల అభిమానాన్ని మర్చిపోలేనన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బలరాం, జహంగీర్ భాయ్, పద్మా,గుమస్తా మధు, అభేద్, గట్టయ్య, డేవిడ్ రాజు, నాగరాజు, జర్జ్, రఘువీర్ రెడ్డి గార్లతో పాటు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతకు మాజీ మంత్రుల రాక

**టీ మీడియా, జూన్ 26 ,ఆత్మకూరు :**



ఆదివారం 29 తేదీన సాయిచంద్ రెండో వర్ధంతి సభ సందర్భంగా అమరిచింతలో గాయకుడు సాయిచంద్ విగ్రహ స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు అనంతరం వనపర్తి జిల్లా అమరచింతలో గల అమరచింత హై స్కూల్ గ్రౌండ్ ను పరిశీలించిన మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిట్టెం రామ్మోహన్ రెడ్డి, గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయిచంద్ మరియు వివిధ మండలాల బి.ఆర్.ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 26, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి ని మంజూరు చేయించి . కావున ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ సూరారం వాసులు కె . సయమ్మా 60,000/ రూ -, తొండం పోచమ్మ - రూ 30,000/-, 130 డివిజన్ సుభాష్ నగర్ వాసులు ఎర్రవెల్లి సంజీవ్ రెడ్డి- రూ 60,000/-, సోమన్నగారి సాకేత్ రెడ్డి - రూ 29,000/-, కొంపల్లి మున్సిపాలిటీ వంకాయల కోమల దేవి - రూ 25,000/-, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ ఎల్లమ్మ -రూ 60,000/- సీఐ మంజూరి పత్రాలను అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, ఎండి లాయక్, ఎండి అంజాద్, సయ్యద్ షఫీ, సురేందర్ రెడ్డి, ఎండి గఫ్ఫార్, అజయ్, తులసి రెడ్డి మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**టీ మీడియా,జూన్ 26, ఆత్మకూర్:**

ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది

ఆత్మకూరు పోలీస్ ఆధ్వర్యంలో సిఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. డ్రగ్స్‌కి నో చెప్పండి. మన ఆరోగ్యమే మన భవిష్యత్తు వంటి నినాదాలతో విద్యార్థులలో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, కుటుంబాలను, సమాజాన్ని నాశనం చేస్తుంది. యువతను ఈ ప్రమాదకరమైన మార్గం నుండి దూరంగా ఉంచే బాధ్యత మనందరిదీ. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, డ్రగ్స్‌కి వ్యతిరేకంగా గళమెత్తాలి. ఈ కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెంపొందించి, ఒక ఆరోగ్యకరమైన, మత్తు ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం దిశగా ప్రజలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు.




## ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చిన మొదటి బిల్లు కేంద్రానిదే

- కాదని నిరూపిస్తే ఖిల్లా ముక్కు నేలకు రాస్తా
- జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**టీ మీడియా, జూన్ 27, వనపర్తి బ్యూరో :**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల వికసిత్ భారత్ సంకల్ప సభ ఖిల్లా ఘనపూర్ మండల అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. వికసిత్ భారత్ సంకల్ప సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షులు డి. నారాయణ హాజరైమండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం బస్టాండ్ నుంచి కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించుకుని మండపం ఆవరణలో పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఉత్తర కుమారుల ప్రగల్భాలు పలుకుతున్నాడని, 11 ఏళ్ల పాలనలో దేశంలో అతి తీవ్ర పేదరికం నుండి 26.5 కోట్ల మంది బయటకు వచ్చారని ప్రపంచ పేరెన్నిక గల ఆర్థిక సర్వేలు తెలియజేస్తున్నాయని ఇది కాదా వికసిత్ భారత్ ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉచిత వాగ్దానాలకు ఓటేసి గద్దెనెక్కించిన ప్రజలను రేవంత్ రెడ్డి పూర్తిగా ముంచాడని కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే నేడు 10, 20 మంజూరు చేసి ముగ్గులు పోస్తున్న ఇళ్లకు మొదటి బిల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇచ్చిన డబ్బులను లబ్ధిదారులకు అందజేస్తున్నారని ఇది అబద్ధమైతే ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ ముందు ముక్కు నేలకు రాస్తారని సవాల్ విసిరారు.. .సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బి శ్రీశైలం, ఏ. రామన్ గౌడ్జ్ ఏ సీతారాములు,బి కుమారస్వామి, భాశెట్టి శీను, పెద్దిరాజు, ఉప్పుటూరు విక్రమ్ రెడ్డి, గోపీనాథ్ యాదవ్, సత్యనారాయణ,కిసాన్ మోర్చాకొన్నూరు రాంరెడ్డి, ఆశన్న, మేదరి శివశంకర్, నవీన్ రెడ్డి, రథం,గోపాల్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సిరిసాల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## గౌరవ డాక్టరేట్ గ్రహీతలకు ఘన సన్మానం

**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :**

మణిపూర్ ఇంటర్నేషనల్ ఏసియన్ యూనివర్సిటీ నుండి గతవారం గౌరవ డాక్టరేట్ పట్టాలను అందుకున్న కంటె నిరంజనయ్య,బండారు శ్రీనివాస్ లను సాహితీ కళా వేదిక ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వనపర్తి రేడియంట్ హై స్కూల్ ప్రాంగనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ వీరిద్దరూ వృత్తి రీత్యా బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉంటూ తమ తీరిక సమయంలో సమాజాన్ని చైతన్య పరుస్తు సామాజిక సేవ చేయడం అభినందనీయమని అన్నారు. ఎవరికి వారు తమ వ్యక్తిగత విషయాలలో బిజీగా ఉంటున్న ప్రస్తుత తరుణంలో సమాజ అభ్యున్నతి కోసం పాటు పడటం గొప్ప విషయమని ఆయన తెలిపారు.అంతేగాక సంగీత సాహిత్య సాంస్కృతిక కళలను ప్రోత్సహిస్తూ అందులో వీరు పాలు పంచుకోవడం ప్రత్యేక విషయంగా పేర్కొనవచ్చునని శంకర్ గౌడ్ అన్నారు.జై భీమ్ సంస్థ ప్రధాన కార్యదర్శిగా ఈ మధ్యనే ఎన్నికైన రాంబాబు నిర్వాహకులు సన్మానించారు. కంటె నిరంజనయ్య బండారు శ్రీనివాస్ లకు డాక్టరేట్ రావడం పట్ల, ప్రముఖ కవి జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్,దేశి రాములు యాదవ్, గంధం నాగరాజు, హెచ్ బాలస్వామి పావనం చంద్ర శేఖర్, రవి కుమార్, శ్రీవర్ధన్ రెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పిఎస్‌సి ఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి

**టీ మీడియా, జూన్ 26 ,మెదక్ జిల్లా ప్రతినిధి :**



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ ఆర్ గజగట్లపల్లిలో మతపోచమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యలతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని పేర్కొన్నారు.పిఏసిఎస్ చైర్మన్ కందుకూరి నిరంతర దాత శ్రీహరి నీ భక్తులు శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది.ఆషాఢ మాస బోనాల పండగను అంగరంగ వైభవంగా సాంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకుంటారని పేర్కొన్నారు అమ్మవారి ఆశీర్వాదంతో ఈ సంవత్సరం సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో అందరూ ఆరోగ్యాలతో పిల్లపాపలతో నిండు నూరేళ్లు ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు సాంప్రదాయాలకు తెలంగాణలో ప్రతి జిల్లాలో ప్రపంచ స్థాయిలో గుర్తించదగిన పండగ వాతావరణం సాంప్రదాయం అనిపేర్కొన్నారు. ఆషాడమాస బోనాలకార్యక్రమంలో పోచమ్మ తల్లికి అమ్మవారికి పట్టువస్త్రాలుస మర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి యాదగిరిచీకోటి పెద్ద రాములు చికోటి పెద్దింటి రాములు చికోటి రాములు చీకోటి పెద్దింటి పెంటయ్య చికోటి మహేష్ చీకోటి నవీన్ చికోటి శ్రావణ్ కుమార్ చికోటి నర్సింలు చీకోటి అభినందన్ చికోటి ప్రకాష్ చీకోటి గోపాల్ భక్తులు పాల్గొన్నారు

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

**టీ మీడియా ,జూన్ 26 ,చిన్న చింతకుంట:**



చిన్న చింతకుంట మండల కేంద్రంలోని %మీా% గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో చిన్న చింతకుంట మండలంకు చెందిన వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిఅనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను రెండు సార్లు మోసం చేసిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే మొదటి విడతలోనే 65 ఇండ్లను చిన్న చింతకుంట మండల కేంద్రానికి ఇచ్చామని, చిన్న చింతకుంట మండల వ్యాప్తంగా 503 ఇండ్లను ఇచ్చామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, చిప్ప చేతికిచ్చిన ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ నెరవేరుస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు ఇస్తా అన్నారుఅనంతరం చిన్న చింతకుంట మండల కేంద్రంలో చాకలి సుగుణమ్మ, తెలుగు చింతకాయల బాలమ్మ గార్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జియంఆర్.

## రేవంత్ సర్కార్ మరో శుభవార్త..

- భారీగా ఉద్యోగాల భర్తీ

**టి మీడియా,జూన్ 26,హైదరాబాద్:**



తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. ఆరోగ్యశాఖల మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్లు రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. ఒకేరోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. ప్రభుత్వ ప్రకటనతో అసిస్టెంట్ ప్రొఫెసర్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, స్పీచ్ ఫాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్లువెలువడనున్నాయి.ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గడిచిన 17 నెలల్లో 8 వేలకుపైగా పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 3212 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్, 1950 మల్టీ పర్పస్ ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలను విడుదల చేయడంతో మెరిట్ జాబితాలుసిద్ధమవుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజీల్లోని పోస్టుల భర్తీకి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. శుక్రవారం ఉదయం మూడు నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి..